RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 330 | బుధవారం 11 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## చైనా ఓకే... ఎఫ్‌డీఐలపై

# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఎఫ్‌డీఐ నిబంధనలలో సడలింపులకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం
- చైనా సహా సరిహద్దు దేశాలకు సడలింపులు
- 2020లో గాల్వాన్ లోయలో ఉద్రిక్తతల అనంతరం కఠిన నిర్ణయాలు తీసుకున్న కేంద్రం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై, చైనాతో సహా మన దేశంతో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలలో సడలింపులకు సిద్ధమైనట్లు సం బంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది.

వార్త 2లో



### ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్... బెంగళూరు తర్వాత ముంబైలో 20 శాతం హోటళ్లు బంద్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం నిత్యావసర వస్తువులపై భారీగా పడుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండటం లేదంటూ బెంగళూరులో హోటల్స్ అసోసియేషన్ ఈరోజు నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు తెలిపింది.

వార్త 2లో

## గ్యాస్ సంక్షోభం.. 'ఎస్మా'

# ప్రయోగించిన కేంద్రం

- గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యమని వెల్లడి
- హోటళ్లకు షాక్ ఇస్తూ కేంద్రం సంచలన నిర్ణయం
- దేశవ్యాప్తంగా పలు నగరాల్లో మూతపడనున్న హోటళ్లు!

వివరాలు 2లో



దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రం కావడంతో కేంద్ర ప్రభుత్వం అత్యవసర చర్యలకు ఉపక్రమించింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాల కారణంగా కమర్షియల్ ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. దీంతో వంట గ్యాస్ క్రమబద్ధమైన సరఫరాను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం 'నిత్యావసర వస్తువుల చట్టం' (ఎస్మా)ను ప్రయోగించింది.

## లక్షల గొంతుకల పోరాటం..

# 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం

- మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్
- తెలంగాణ ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి
- నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య
- ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు. ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు.

వార్త 2లో





### దేశంలో చిల్లర నోట్లకు కొరత లేదు: కేంద్రం

దేశంలో రూ.10, రూ.20, రూ.50 వంటి తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లకు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నోట్లు చలామణిలో సరిపడా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. మంగళవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఈ వివరాలను వెల్లడించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో (ఫిబ్రవరి 26 వరకు) 439.40 కోట్ల పది రూపాయల నోట్లు, 193.70 కోట్ల ఇరవై రూపాయల నోట్లు, 130.30 కోట్ల యాభై రూపాయల నోట్లను సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు.

వార్త 2లో

## నన్ను ఒక ఉగ్రవాదిలా

# అరెస్ట్ చేశారు

- వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత
- అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం
- ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



### ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: జీవన్ రెడ్డి



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే తన పరిస్థితి గురించి చెప్పానని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ లో కొనసాగాలా వద్దా అనేది ఆలోచించేలా చేశారని అన్నారు. పార్టీ మార్పుపై జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సమయం, సందర్భం వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారు. పార్టీ మార్పుపై కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ

# కాదు.. తెలంగాణ హక్కు: పొన్నం

రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ కు పొన్నం బహిరంగ సభ లేఖ రాశారు.



వార్త 2లో

# గ్యాస్ సంక్షోభం.. 'ఎస్మా' ప్రయోగించిన కేంద్రం

### గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యమని వెల్లడి

### హోటళ్లకు షాక్ ఇస్తూ కేంద్రం సంచలన నిర్ణయం

### దేశవ్యాప్తంగా పలు నగరాల్లో మూతపడనున్న హోటళ్లు!

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రం కావడంతో కేంద్ర ప్రభుత్వం అత్యవసర చర్యలకు ఉపక్రమించింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాల కారణంగా కమర్షియల్ ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. దీంతో వంట గ్యాస్ క్రమబద్ధమైన సరఫరాను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం 'నిత్యావసర వస్తువుల చట్టం' (ఎస్మా)ను ప్రయోగించింది. పశ్చిమాసియాలోని కీలక ఇంధన రవాణా మార్గాల్లో తలెత్తిన ఆటంకాల ఫలితంగా.. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి ప్రధాన నగరాల్లోని హాస్పిటాలిటీ రంగం ఇప్పుడు అకస్మాత్తుగా కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. సరఫరా పునరుద్ధరించకపోతే కొన్ని రోజుల్లోనే హోటళ్లు మూతపడవచ్చని రెస్టారెంట్ అసోసియేషన్లు



హెచ్చరిస్తున్నాయి.

#### ఏమిటీ 'ఎస్మా' ఆర్డర్?

పెట్రోలియం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. దేశంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆయిల్ రిఫైనరీలపై ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. రిఫైనరీల్లో ఉత్పత్తి అయ్యే ప్రొపేన్, బ్యూటేన్ గ్యాస్ నిల్వలను కేవలం వంట గ్యాస్ తయారీకే వాడాలని, పెట్రోకెమికల్స్ తయారీకి మళ్లించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఉత్పత్తి అయిన మొత్తం గ్యాస్‌ను కేవలం ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్ పీసీఎల్ లకు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎస్మా చట్టం కింద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

#### హోటళ్లు, రెస్టారెంట్లపై 'సిలిండర్' బాంబు!

గృహ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ కమర్షియల్ గ్యాస్ సరఫరాపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీనివల్ల బెంగళూరు, చెన్నై, ముంబై వంటి నగరాల్లో కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో వందలాది హోటళ్లు మూతపడే స్థితికి చేరుకున్నాయి. దీంతో హోటళ్లను కూడా అత్యవసర సేవలుగా గుర్తించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని హోటళ్ల అసోసియేషన్ వారు కోరుతున్నారు. దీనికి తోడు మార్చి 7 నుంచి గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.60, కమర్షియల్ సిలిండర్ ధర రూ.115 పెరగడం గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది.

#### హర్దీప్ పూరీ భరోసా..

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మాట్లాడుతూ.. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి కాకుండా, అమెరికా నుంచి దాదాపు 2.2 మిలియన్ టన్నుల గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నామని, ఆ నిల్వలు ఇప్పటికే రావడం ప్రారంభించాయని ఆయన వెల్లడించారు.

## చైనా ఓకే... ఎఫ్‌డీఐలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఎఫ్‌డీఐ నిబంధనలలో సడలింపులకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం

### చైనా సహా సరిహద్దు దేశాలకు సడలింపులు

### 2020లో గాల్వాన్ లోయలో ఉద్రిక్తతల

### అనంతరం కఠిన నిర్ణయాలు తీసుకున్న కేంద్రం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై, చైనాతో సహా మన దేశంతో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలలో సడలింపులకు సిద్ధమైనట్లు సం బంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. 2020లో గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో చైనాతో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో చైనాకు చెందిన టిక్ టాక్, వియ్ చాట్ వంటి 200 యాప్‌లను భారత ప్రభుత్వం నిషేధించింది. ప్రముఖ చైనా ఎలక్ట్రానిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను కూడా కేంద్రం తిరస్కరించింది. చైనా నుంచి వచ్చే ఎఫ్‌డీఐలపై నిబంధనలను కఠినతరం చేసింది. సరిహద్దు దేశాల నుంచి వచ్చే పెట్టుబడులపై 2020లో ప్రెస్ నోట్ 3ని విడుదల చేసింది. దీని ప్రకారం ఏ భారత సంస్థలోనైనా సరిహద్దు దేశాల సంస్థలు పెట్టుబడులు పెడితే ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

## ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్... బెంగళూరు తర్వాత ముంబైలో 20 శాతం హోటళ్లు బంద్

### వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబైలో హోటళ్లు బంద్

### రాబోయే రెండు రోజుల్లో నగరంలో సగం హోటళ్లు మూతపడే అవకాశం

### ఢిల్లీ, బెంగళూరులలోను తాత్కాలికంగా హోటళ్లు బంద్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం నిత్యావసర వస్తువులపై భారీగా పడుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండటం లేదంటూ బెంగళూరులో హోటల్స్ అసోసియేషన్ ఈరోజు నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబైలో కూడా 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి. ఈ మేరకు ముంబై హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలో సగం హోటళ్లు మూతపడతా యని ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో ఢిల్లీ, బెంగళూరు సహా వివిధ నగరాల్లో పలు హోటళ్లను తాత్కాలికంగా మూసివేశారు. సిలిండర్ల కొరత కారణంగా తమ వ్యాపారం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత వల్ల కొన్ని ప్రాంతాల్లో బ్లాక్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. బ్లాక్‌లో విక్రయాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతం ఉన్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వ శాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

## దేశంలో చిల్లర నోట్లకు కొరత లేదు: కేంద్రం

### దేశంలో రూ.10, 20, 50 నోట్లకు ఎలాంటి కొరత లేదని వెల్లడి

### ఈ విషయంపై పార్లమెంటులో స్పష్టత ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

### ఈ ఆర్థిక సంవత్సరంలో భారీగా చిన్న నోట్ల సరఫరా జరిగిందని వివరణ

### చిన్న నోట్ల పంపిణీకి ప్రత్యేక పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో రూ.10, రూ.20, రూ.50 వంటి తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లకు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నోట్లు చలామణిలో సరిపడా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. మంగళవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఈ వివరాలను వెల్లడించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో (ఫిబ్రవరి 26 వరకు) 439.40 కోట్ల పది రూపాయల నోట్లు, 193.70 కోట్ల ఇరవై రూపాయల నోట్లు, 130.30 కోట్ల యాభై రూపాయల నోట్లను సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. సాధారణంగా ఏటీఎంల ద్వారా చిన్న డినామినేషన్ నోట్లను పంపిణీ చేయరని, అయితే వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు 'స్మాల్ వాల్యూ డిస్పెన్సర్ల' ద్వారా పంపిణీ చేసే ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు సభకు తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా ఆర్బీఐ ఎప్పటికప్పుడు వివిధ నోట్ల అవసరాన్ని అంచనా వేస్తుందని పంకజ్ చౌధరి వివరించారు. నోట్లు, నాణేలతో పాటు డిజిటల్ చెల్లింపుల ద్వారా కూడా తక్కువ విలువ లావాదేవీల అవసరాలు తీరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో ప్రశ్నకు బదులిస్తూ, రూపే కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో (2025 డిసెంబర్ 31 నాటికి) రూ.111.17 కోట్ల విలువైన 3.72 లక్షల డిజిటల్ లావాదేవీలు జరిగినట్లు మంత్రి తెలిపారు.



## లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం:

### మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్

### తెలంగాణ ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి

### నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య

### ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు. ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు. "స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు. నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుపకంచెలు ఏవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయి" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. స్వరాష్ట్రం కోసం లక్షల గొంతుకలు ట్యాంక్‌బండ్‌పై ఏకమై నినదించిన అద్భుత పోరాటా నికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన పోస్టుకు ఆనాటి మిలియన్ మార్చ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను జతచేశారు. "తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

## నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు: కవిత

### వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల

### పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత

### అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం

### ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పేదల కోసం గళమెత్తిన తనను ఒక ఉగ్రవాదిలా భావించి అరెస్ట్ చేశారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆమె మండిప డ్డారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కవిత, వెలుగుమట్లలో పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను అధికారులు కర్కశంగా కూల్చివేసిన తీరును తప్పుబట్టారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చేవి అని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను పెద్దలకు కట్టబెట్టేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కూల్చివేసిన చోటే మళ్లీ ఇళ్లను నిర్మించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న తీరును గమనించాలని కవిత సూచించారు. ఈ అన్యాయంపై ఆయనకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. బాధితుల్లో



ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉన్నారని, పరీక్షల సమయంలో వారిని రోడ్డున పడేయడం కలెక్టర్, జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ఆమె నిలదీశారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, అవసరమైతే కోర్టులో పిల్ వేసి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ కాదు.. తెలంగాణ హక్కు: పొన్నం

హైదరాబాద్:

రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ కు పొన్నం బహిరంగ సభ లేఖ రాశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ కాదు.. తెలంగాణ హక్కు అని తెలియజేశారు. పనులు చెల్లిస్తున్నప్పుడు ప్రజల అభివృద్ధికి ఎందుకు చర్యలు చేపట్టలేదు? అని పొన్నం ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లు విస్మరించడం తగదు అని సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులపై బండి సంజయ్, కిషన్ రెడ్డి బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని, కేంద్ర ప్రయోజిత పథకాల్లో కేంద్ర వాటా 90 శాతం ఉండే విధంగా పునరుద్ధరించాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరించాలి : గౌరవ్ గొగొయ్

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇప్పటి వరకు లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ లేరని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగొయ్ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ లేకుండానే లోక్ సభ నడుస్తోందని అన్నారు. స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. లోక్ సభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. స్పీకర్ అవిశ్వాస చర్చకు 10 గంటలు కేటాయించారని, అవిశ్వాస తీర్మానంపై నెగ్గాలంటే 278 మంది సభ్యుల మద్దతు, ప్రస్తుతం లోక్ సభలో ఎన్డిఎకు 293 మంది సభ్యుల మద్దతు అవసరం అని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నప్పుడు.. స్పీకర్ ఓం బిర్లా తరచూ అంతరాయం కలిగించేవారని, పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరించాలని గౌరవ్ గొగొయ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసంగానికి స్పీకర్ అనుమతించలేదని, 8 మంది విపక్ష సభ్యులను సరైన కారణం లేకుండానే స్పీకర్ ఓ బిర్లా సస్పెండ్ చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడిపై కాంగ్రెస్ ఎంపిలు దాడి చేసే అవకాశం ఉందని స్పీకర్ తప్పుడు ఆరోపణలు చేశారని, మైక్ ఇవ్వకుంటే విపక్షాల వాణి ప్రజలకు ఎట్లా తెలుస్తుందని ప్రశ్నించారు. లోక్ సభ ఎలా నడుస్తోందో దేశమంతా చూస్తోందని అన్నారు. వ్యక్తిగతంగా స్పీకర్ ఓం బిర్లాపై ఎలాంటి కోపం లేదని గౌరవ్ గొగొయ్ పేర్కొన్నారు.

## ప్రియుడిని ఇంటికి రప్పించిన కూతురు... గొడ్డలితో కాలును నరికి... కరెంట్ షాక్ ఇచ్చి

భోపాల్: కుతూరు లవర్ కు కరెంట్ షాక్ ఇచ్చి అనంతరం గొడలితో కాలు నరికేసి.. కరెంట్ షాక్‌తో చనిపోయినట్టు నమ్మించేందుకు ప్రయత్నించి చివరలో దొరికిపోయారు. ఈ సంఘటన మధ్య ప్రదేశ్ రాష్ట్రం సింగ్రౌలి జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బర్గాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొఖ్రా అనే గ్రామానికి చెందిన పూజా అనే యువతిని సందేప్ అనే యువకుడు ప్రేమించాడు. ఇద్దరు గాఢంగా ప్రేమించుకున్నారు. పూజాకు మరో యువకుడితో పెళ్లి నిశ్చయం చేయడంతో తనని పెళ్లి చేసుకోవాలని ఆమెను సందీప్ బలవంతం చేశాడు. ఈ విషయం తల్లిదండ్రులకు పూజా చెప్పడంతో వారు ప్లాన్ చేశారు. ప్లాన్ భాగంగా సందీప్ కు కూతురుతో ఫోన్ చేయించి ఇంటికి రప్పించారు. ప్రియుడి యువతి ఇంటికి రాగానే పూజా కుటుంబ సభ్యులు అతడిని పట్టుకొని కర్రలతో దాడి చేశారు. అనంతరం కరెంట్ షాక్ ఇచ్చి గ్రామ శివారులో అతడిని పడేశారు. తీవ్రంగా గాయపడిన అతడి కాలును గొడ్డలితో నరికి దుస్తులు తగలబెట్టారు. జంతువులు రాకుండా ఉండేందుకు కట్టిన కరెంట్ వైర్ల వద్ద అతడిని పడేశారు. కరెంట్ షాక్ తగిలి చనిపోయాడని నమ్మించేందుకు ప్రయత్నించారు. స్థానికులు అతడిని గమనించి వెంటనే బైధాన్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో జబల్‌పూర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సందీప్ మరణించాడు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.



మహబూబాబాద్ వీ౹గా జిల్లా అధ్యక్షులు. దళిత రత్న బోడ ఎల్లయ్య గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి

కామారెడ్డి జిల్లా ఎతీజూం

అధ్యక్షులు రూసేగం భూమయ్య

# ఆధునిక భారత తొలి ఉపాధ్యాయురాలు.




ఆడబిడ్డల చదువు ఆవష్యకతను చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త.
శ్రీమతి సావిత్రి బాయి పూలే గారి వర్ధంతి వేళ మహిళా సంక్షేమం కోసం వారు చేసిన సేవలను స్మరించుకుందాం.????
– డా.తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్
తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

# క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం







హైదరాబాద్ :అన్వేషనేత్రం ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నాడు 2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారు పాల్గొన్నారు..!! వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను భక్తులకు సౌకర్యవంతంగా భద్రంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం లో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పుష్కర ఘాట్లు, అభివృద్ధి, త్రాగునీరు, పరిశుద్యం, రవాణా సౌకర్యాలు మరియు ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై ఆయా శాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు..!! సమావేశంలో మంత్రి కొండా సురేఖ గారి వ్యాఖ్యలు...!! రానున్న గోదావరి పుష్కరాలను ఆధ్యాత్మిక వైభవంతో భక్తి భావంతో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండా సురేఖ తెలిపారు ...!! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో పుష్కరాలఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు..!! దేవాదాయ శాఖా పరంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న పలు ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు..!! నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుంచి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో బాసర, ధర్మపురి, మంథని, కాలేశ్వరం, భద్రాచలం వంటి అనేక ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు..!! దేవాలయాల వద్ద భక్తులకు అవసరమైన సదుపాయాలు పారిశుద్ధ్యం, త్రాగునీరు, భక్తుల రాకపోకల



నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు..!! గోదావరి నదిని తెలంగాణ గంగా గ భావించే ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని గౌరవిస్తూ పుష్కరాలను జయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు..!! ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ దేవాదాయ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ మరియు సంబంధిత శాఖల ఉన్నత అధికారులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు..!!

# 14న మీడియా సమావేశం

## డాక్టర్ పిడమర్తి రవి



అన్వేషనేత్రం ప్రతినిధి


మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ప్రకటన కోసం మార్చి 14న మధ్యాహ్నం 12 గంటలకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో దళిత బహుజన గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు హిమాయత్ నగర్ మేల్కొటే పార్క్ లో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సన్నహాకా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ గాదె వెంకట్,డాక్టర్ బొమ్మెర స్టాలిన్, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, తాళ్ల సునీల్, తాళ్ల అజయ్,మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, విద్యార్థి జేఏసీ అధ్యక్షులు జోగు గణేష్, చాగంటి శేఖర్, చనుంపల్లి కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు














RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం

### 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ॐ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ॐ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ॐ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ॐ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ॐ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ॏॊ% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చు టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝఒ% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతికతతో ముందుకు సాగాలి



సూర్యాపేట, మార్చ్ 10, అన్వేషనేత్రం : శాస్త్ర, సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని చైర్మన్ సిహెచ్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిటీ టాలెంట్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి ఉంచి పరిశోధనలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎలైట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమార్, సిటీ టాలెంట్ స్కూల్ హెచ్ఎం మురళీధర్, న్యూ విజన్ హై స్కూల్ హెచ్ఎం. సుకృత రెడ్డి ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒగ్గు సోమన్న జన్మదిన వేడుకలు



సూర్యాపేట, మార్చి10, అన్వేషనేత్రం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, సినియర్ పాత్రికేయులు ఒగ్గు సోమన్న జన్మదిన వేడుకలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి జానయ్య సోమన్న ను శాలువా తో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాల్వాయి జానయ్య మాట్లాడుతూ ఒగ్గు సోమన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తన పదునైన కలంతో ప్రజా సమస్యలను వెలికితీసి పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చలిగంటి పుల్లారావు, దుస్స చంద్రశేఖర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్ (ప్రభు), జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్వాయి అజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి నీలకంఠం జయరామకృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ రోజు 10-03-2026 మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, మా అన్న గారు శ్రీ కొప్పుల వేనారెడ్డి అన్నగారు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా సంవత్సర కాలం దిగ్విజయంగా పూర్తి చేసిన శుభసందర్భంగా,మంచి మనసున్న మహారాజు మా అన్నగారు శ్రీ కొప్పుల వేనారెడ్డి అన్న గారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం






## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**సూర్యాపేట, మార్చ్ 10, అన్వేషనేత్రం :**


మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు, జిల్లా ఎస్పీ కే నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీతారామారావు తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అందరికీ ఆదర్శంగా ఉన్నత స్థానానికి ఎదగాలని, ప్రతి మహిళ సాటి మహిళకు అండగా నిలబడాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని, ప్రతి మహిళ జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్న వారేనని తెలిపారు. మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, ఉద్యోగం, వ్యాపారం వంటి ప్రతి రంగంలో ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళ సాధికారత దేశ అభివృద్ధికి పునాది అని తెలిపారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి స్థాయిలో మహిళల పాత్ర అపారమని, మహిళలకు మరిన్ని విస్తృతంగా అవకాశాలు కల్పిస్తే దేశ ప్రగతి మరింత వేగంగా సాగుతుందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, భద్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామిక వేత్తలు, యువ మహిళలు స్టార్టప్‌లు ప్రారంభిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ అభినందించారు, మహిళల కోసం మన ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, 500 కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళల అధికారులను శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, కోదాడ డిప్యూటీ చైర్ పర్సన్ మల్లీశ్వరి, డిప్యూటీ సీఈఓ శిరీష, పంచాయతీరాజ్ ఇ ఇ రమాదేవి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిఓ రవికుమార్, సీడబ్ల్యూసీ సభ్యులు , సీడీపీవోలు, సూపర్వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనగల్ మండలానికి చెందిన సర్పంచులు మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు..



**నల్లగొండ జిల్లా:-**

నల్లగొండ నియోజకవర్గం కనగల్ మండలానికి చెందిన సర్పంచులు మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు..గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసినప్పుడే వారి అసలు అవసరాలు,సమస్యలు స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు..కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు దిశానిర్దేశం చేశారు..ప్రజాసేవలో జవాబుదారీతనం ప్రతి ప్రజాప్రతినిధిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..



## నియామక పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**అన్వేషనేత్రం ప్రతినిధి**

హుజూర్నగర్ పట్టణం టౌన్ హాల్లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం రావూరి విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల ప్రకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ పాల్గొనడం జరిగింది. హుజూర్నగర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జిగా మఠంపల్లి రఘునాథపాలెం గ్రామానికి చెందిన రావూరు విజయభాస్కర్ మాదిగను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ పథకాలు సాధనకై ఈనెల 30వ తారీకు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించే నిరాహారదీక్ష కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది ప్రతి గ్రామ నిర్మాణం చేసుకొని ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషిచేసి అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళిత కుటుంబానికి 12 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలిఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి రాష్ట్ర నాయకులు పెద్దపంగ కాటమయ్య పెడమర్తి వెంకటనారాయణ మిద్దె వెంకటయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు టౌన్ అధ్యక్షులు రాము రెడ పంగు రాము పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల రవీందర్ మండల నాయకులురెడపంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు






# రేపు (11.03.2026) దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి కార్యక్రమాలు:

??ఉదయం 9:00 గంటలకు గుడిపల్లి మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.



ఉదయం 9:45 గంటలకు పిఎ పల్లి మండలంలోని అంగడిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు గుడి పల్లి మండలంలోని కోదండాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11:00 గంటలకు పీఏ పల్లి మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య ఉదయం 11:30 గంటలకు పిఎ పల్లి మండలంలోని మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు పిఎ పల్లి మండలంలోని మదారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు పిఎ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 2:00 గంటలకు పిఎ పల్లి మండలంలోని పిల్లిగుండ్ల తండాలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 2:30 గంటలకు పిఎ పల్లి మండలంలోని రాంపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.

ఇట్లు.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం - దేవరకొండ.




బాలికల విద్యకోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన మహనీయురాలు కులవివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన తొలితరం పోరాట యోధురాలు...భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఇవే మా ఘననివాళులు.. ??

నేనావత్ అభిలాష్ నాయక్కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్ గా నిలవాలి.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్తులంతా కృషి చేయాలి.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..

కట్టకొమ్ము తండా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి.

- నేనావత్ బాలు నాయక్ గారు.







అన్వేషనేత్రం ప్రతినిధి

దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి,తండాలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు సూచించిన దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.?రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కట్టాకొమ్ము తండా రోల్ మోడల్ గా నిలవాలని పిలుపునిచ్చారు.?తండా పరిసరాల పరిశుభ్రతతో పాటు తండా సమస్యల పరిష్కారానికి అధికారులు,గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించడం జరిగింది.?? దేవరకొండ పట్టణంలో పార్కు ఏర్పాటు చేయడం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, స్థానిక నాయకులు,ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# టీ డబ్ల్యూ జె ఎఫ్ మండల అధ్యక్షుడికి జర్నలిస్టుల ఘన సన్మానం

**సూర్యాపేట, మార్చ్ 10, అన్వేషనేత్రం :**

మోతే మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జె ఎఫ్) నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సూర్య సేన దినపత్రిక మండల రిపోర్టర్ కలగాని గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల కొరకై నిరంతరం తన కలంతో వెలికి తీసి పోరాడేవాడే నిజమైన జర్నలిస్ట్ అని ప్రజల కోసం జర్నలిస్టుల పక్షాన యూనియన్ తరపున నిరంతరం పోరాడాలని తెలియజేశారు ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు కలగాని గణేష్ మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన యూనియన్ జిల్లా కార్యవర్గానికి సహచర మండల జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్, అనిల్, మోతే మండల జర్నలిస్టులు ప్రజా గర్జన తెలంగాణ




స్టేట్ ఇంచార్జ్ భూక్య శంకర్ నాయక్, ఆర్గాన్ రిపోర్టర్ రాజు, ఆంధ్రప్రభ రిపోర్టర్ శివ, ఆంధ్రజ్యోతి వెంకన్న, కోదాడ ప్రజాగర్జన ఇన్చార్జి ఖమ్మంపాటి ఘటేశ్వర్లు, మోతే మండల ప్రజా గర్జన రిపోర్టర్ కటికం రమేష్, మోతే మండల ప్రభ న్యూస్ రిపోర్టర్ గుల్ల రమేష్, కలగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.












# అవకతవకలపై విచారణ జరిపించాలి



అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీనిధి అవకతవకలపై విచారణ జరిపించాలని సీతక్కకు వినతి అందజేసిన టీపీసీసీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు..హైదరాబాద్: రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సీతక్క గారిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని శ్రీనిధి సంస్థలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. శ్రీనిధి వ్యవహారంలో జరిగిన అక్రమాల వల్ల నష్టపోయిన బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగడం అత్యంత ముఖ్యమని, ఈ అంశంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని మరియు కొండ సురేఖ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు మరియు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు తెలిపారు..

# వేట ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు

అన్వేషనేత్రం ప్రతినిధి

వేట ఫౌండర్ ఒ చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమెన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు హాజరుకానున్నారు.
స్థలం: పాలకుర్తి మండలంలోని శ్రీ సోమేశ్వర్ కల్యాణ మండపం
తేదీ: 12-03-2026
సమయం: ఉదయం 09:00 గంటలకు
ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, వారి ప్రతిభను ప్రోత్సహించే వివిధ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.
కావున నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి సారథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రగతి జోరందుకుంది. సీసీ రోడ్లు, ప్రజాభవనాలకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.











ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ నందు హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కలసాని చంద్రశేఖర్ గారి కుమారుడి రిసెప్షన్ వేదికలో అభిమానులు మండల నాయకులు పట్టణ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు



తేదీ 09.03.2026 రోజున నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,హాలియా పట్టణ కేంద్రంలో,శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ నందు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ పాంపాటి యాదగిరి గారి కుమారుని రిసెప్షన్ వేదికలో పట్టణ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు




## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం"

ప్రముఖ మీడియా ఛానల్ తో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు మాట్లాడుతూ...2028వ సంవత్సరం నాటికి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం...రైతే రాజు లక్ష్యంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తాం.....దేవరకొండ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి.....
నేనావత్ అభిలాష్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు







Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434